
గంభీరావుపేట: కొత్తపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు


ఎల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ముస్తాబాద్: తెర్లుమద్దిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రగతి సాక్షిగా పట్టం కడుదాం


సిరిసిల్ల రూరల్: రాళ్లపేటలో మ్యానిఫెస్టో పత్రాలను ప్రదర్శిస్తూ ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, నాయకులు

- కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- సార్‌పై నమ్మకంతో.. ఓటు వేయండి
- ఇంటింటా సంక్షేమం.. అదే బీఆర్ఎస్ సిద్ధాతం
- కాంగ్రెస్‌ను నమ్మితే బతుకు భారమే
- జోరుగా.. హుషారుగా ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, అక్టోబర్ 30: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గత పదేళ్లలో సాధించిన ప్రగతి సాక్షిగా మంత్రి కేటీఆర్‌కు తిరిగి పట్టం కడుదామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చర్ల, కొత్తపల్లి, రాజుపేట, దేశాయిపేట గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యగా లబ్ధిదారులకు అందుతున్న ఆయా సంక్షేమ పథకాలు, గ్రామాల్లో మంత్రి కేటీఆర్ సహకారంతో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ వారు ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, ఏఎంసీ, సింగిల్ విండో వైస్ చైర్మన్‌లు లింగంయాదవ్, ఎర్ర రామాంజ గౌడ్, కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, కమ్మరి రాజారాం, గంద్యాడపు రాజు, గుర్రం దేవాగౌడ్, గౌసోద్దిన్, చెవుల మల్లేషం, రవీందర్‌రెడ్డి, ఓరుగంటి నర్సింహులు, అల్లె సత్యం, చింతల సంజీవ్, అనిల్, రాజనర్సింహారెడ్డి, కరువారి శంకర్, జోగు రాజయ్య, సలీం, మహేందర్, వెంకటేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

● సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 30: అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్‌ను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, ఎఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతీలు విజ్ఞప్తి చేశారు. తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ, రాళ్లపేట, దేశాయిపల్లె, రాంచంద్రాపూర్, బస్వాపూర్, చిన్నలింగాపూర్, బద్దెనపల్లి, మండెపల్లి, లక్ష్మీపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు జోరుగా ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టో పత్రాలు పంచుతూ సంక్షేమ పథకాల గుర్చి వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను ప్రజలు దీవించాలని కోరారు. మూడోసారి సీఎంగా కేసీఆర్, మంత్రిగా కేటీఆర్ కావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బాలసాని పర్శరాములు, అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, గడప మదన్‌రెడ్డి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ కోడి అంతయ్య, పూర్మాని రాంలింగారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, జాగృతి మండలాధ్యక్షుడు రామాగౌడ్, సోమ బాబు, సంధ్యారాణి, బాపురెడ్డి, దుర్గయ్య, కమలాకర్, దాసరి ఆనందం, ఎల్లయ్య, గుగ్గిల్ల అంజయ్య, సిలివేరి, నర్సయ్య, సిలివేరి చిరంజీవి, కూర శంకర్‌రెడ్డి, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, మోతె మహేశ్, బియ్యాల కొండల్‌రావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, జక్కుల రవీందర్, వేల్పుల రాజు, శ్రీకాంత్, నల్లగొండ ప్రవీణ్, వేణు, నరేశ్, సాయి, సత్తు రాంరెడ్డి, శ్రీకాంత్‌రావు, రాజిరెడ్డి, రోజా, కర్నె బాలయ్య, చాడ దేవేందర్, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

● **బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం**

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 30: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తిమ్మాపూర్, గుంటపల్లి చెరువుతండాలో ఎంపీపీ పిల్లి రేణుక, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్ ప్రచారం చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, మాజీ చైర్మన్‌లు అందె సుభాశ్, కొండ రమేశ్‌గౌడ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, నాయకులు కాంతారావు, అప్సరున్నీసా, ఎడ్ల లక్ష్మణ్, గడ్డం వెంకటేశ్, దొనుకుల కళ్యాణ్, చందనం శివ, పందిల్ల పర్శరాములు, గడ్డమీది లావణ్య, సుంకి భాస్కర్, నేవూరి వెంకటనర్సింహారెడ్డి, హసన్ తదితరులు ఉన్నారు.

● **తెర్లుమద్దిలో ఇంటింటా ప్రచారం**

ముస్తాబాద్, అక్టోబర్ 30: సార్‌పై నమ్మకంతో కారు గుర్తు పై ఓట్లు వేసి మంత్రి రామన్నను భారీ మోజార్టీతో గెలిపించాలని మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు ఓటర్లను కోరారు. మండలంలోని తెర్లుమద్దిలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టో పత్రాలను ఇంటింటికి పంచుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం గ్రామానికి చేసిన అభివృద్ధి, ఇంటింటికి వచ్చిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రచారం ప్రారంభించారు. సేవాలాల్‌తండ- తెర్లుమద్ది మధ్యలో నక్కవాగుపై సీఆర్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.1.77 కోట్లతో నక్కవాగుపై హైలెవల్ బ్రిడ్జి, ఎన్ఆర్ఈజీఎస్,ఎస్‌డీఎఫ్ రూ.33 లక్షలతో జీపీ భవనం, రూ. 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన భవనం, గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర గ్రామాలను కలుపుడానికి బీటీ రహదారులు, పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి లాంటి ఎన్నో పథకాలు అర్హులకు నేరుగా అందుతున్నాయన్నారు. ప్రజలు ఆలోచించి మీ ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

● **మ్యానిఫెస్టో ఆవిష్కరణ**

మండల కేంద్రంలోని డాక్టర్ చంద్రశేఖర్‌రావు స్వగృహంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టో ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ ప్రతినిధులు రెండు లేదా మూడు గ్రామాలను కలుపి 3 ప్రతినిధులను ఎంపిక చేసి నిత్యం చేయాల్సిన ప్రచారం పర్వంపై దిశ నిర్దేశం చేశారు. మండల గ్రామస్థాయి నాయకులను సమన్వయంతో పని చేసే విధంగా బాధ్యతలు అప్పగించారు. నిత్యం ప్రతి ఇంట్లోని ఓటర్లను కలిసి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఎరవెల్లి చంద్రశేఖర్‌రావు, మాజీ జడ్పీటీసీ మేర్గు యాదగిరిగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్లు చిట్నేని అంజన్‌రావు, బత్తుల అంజయ్య, యాది మల్లేశ్‌యాదవ్, మాజీ సెస డైరెక్టర్లు ఏనుగు విజయరామారావు, కొమ్ము బాలయ్య, నాయకులు సర్వర్‌పాషా, ఈసరి కృష్ణ, బైతి నవీన్, బాల్ చంద్రంగౌడ్, కట్ట బాపురావ్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

● **పేదోడికి బతుకునిచ్చిన పార్టీ బీఆర్ఎస్**

ముస్తాబాద్, అక్టోబర్ 30: తెలంగాణ రాష్ట్రం సాధించడంతో పాటు స్వరాష్ట్రంలో పేదోడికి బతునిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని ఎంపీపీ జనగామ శరత్‌రావు, మండల రైతు బంధు కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో సోమవారం మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కష్టాలు వచ్చిన పేదలకు అండగా నిలిచి అనుకున్న సంక్షేమ పథకాలు అమలు చేసిన దమ్మున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అభివృద్ధే జరుగలేదని విమర్శలు చేసే ప్రతి ప్రతిపక్షనాయకులకు జరిగిన అభివృద్ధిని చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడ్డమీద రామన్న ఉన్నంత కాలం బీఆర్ఎస్ జెండా తప్ప ఇరత జెండాలకు తావుండదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి పక్షనాయకులు డిపాజిట్ కోసం కొట్లాడడమే తప్ప విజయం కోసం కాదన్నారు. సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో గూడు కట్టుకున్న సీఎం కేసీఆర్‌వైపునే ప్రజలు ఉంటారని తెలిపారు. ఇక్కడ జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, సర్పంచ్ దమ్మ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, మాజి డైరెక్టర్ ఎనుగు విజయరామారావు, మాజీ జడ్పీటీసీ మేర్గు యాదగిరిగౌడ్, కోల కృష్ణ పాల్గొన్నారు.

● **కేటీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకుందాం**

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 30: మంత్రి కేటీఆర్‌ను లక్షకుపైగా మెజార్టీతో గెలిపించుకుందామని ఇందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తంగళ్లపల్లి టౌన్ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగళ్లపల్లిలో మంత్రి కేటీఆర్‌కు మరింత మెజార్టీ అందివ్వాలని అందుకు ఇన్‌చార్జిలు, బూత్‌కమిటీలు, పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు అంకిత భావవంతో పని చేయాలని సూచించారు. ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్‌కు ఓటేసేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పడిగెల మానస, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెల రాజు, మాజీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, ఎఎంసీ డైరెక్టర్ సద్దె రోజ, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, క్యారమ్ జగత్, మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, భానుమూర్తి, రెడ్డి పర్శరాములు, రంగు ప్రసాద్, నవీన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌గౌడ్, కోడం రమేశ్, వెంకటరమణ, ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

● **అభివృద్ధిని చూసి పారిపోయారు**

సిరిసిల్ల టౌన్, అక్టోబర్30: సిరిసిల్ల బీజేపీ పాలక్ రాణిరుద్రమ నెలలో పదిహేను రోజులు స్థానికంగా ఉండాలని చెప్పిందని, ఇక్కడ జరిగిన అభివృద్ధిని చూసి కొద్దిరోజులకే పారిపోయిందని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. మంత్రి కేటీఆర్‌ను యువరాజు అంటూ రాణిరుద్రమ సంబోధించిందన్నారు. సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిపై కేటీఆర్‌ను ప్రజలు యువరాజుగా భావిస్తున్నారన్నారు. నేతన్నాల ఆత్మహత్యలకు అడ్డకట్ట వేసిన కేటీఆర్ నిజంగానే మాకు యువరాజు అన్నారు. బీజేపీ ప్రభుత్వం సిరిసిల్ల అభివృద్ధికి ఏం చేసిందో చెప్పిన తర్వాత రాణిరుద్రమ సిరిసిల్లలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలనలో మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ సమావేశంలో మెట్టరాజు, మునీర్, షాదబ్, సికిందర్, తదితరులు ఉన్నారు.


ముస్తాబాద్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ జనగామ శరత్‌రావు, నాయకులు


చీర్లవంచలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండలాధ్యక్షుడు రాజన్న, నేతలు



సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్